https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12 శనివారం అగస్టు 26 2023 https://vijayamdaily.com




# చేవేళ్ల సభతోనే సర్కారు తథ్యం

చేవెళ్ల సభతోనే సర్కార్ ఏర్పాటుకు నాంధి పడుతుందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క జోస్యం చెప్పారు. ఏఐసిసి అధ్యక్షులు గౌరవనీయులు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభ ఏర్పాట్లను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క శుక్రవారం చేవెళ్లలో పరిశీలించారు. సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయని, ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతుకవచ్చని, రాష్ట్ర సంపదను అందరం సమానంగా పొందవచ్చని ఆశపడి పోరాడి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాము.



4లో..

- సభను గ్రాండ్ సక్సెస్ చేస్తాం
- దళిత,గిరిజన బిడ్డలంతా కదలిరావాలి
- ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ తో దళిత,గిరిజనుల కుటుం బాల్లో వెలుగులు నింపుతాం
- విలేకర్ల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



# బీజేపీ గెలవడం ఖాయం..!

2లో

## బీఆర్ఎస్ పతనం తథ్యం

- ఓటమి భయంతోనే రెండు చోట్ల పోటీ
- కేసీఆర్ పరిపాలన తో ప్రజలు విసుగు చెందారు
- 27న అమిత్ షా పర్యటనతో బీజేపీ బలం రెట్టింపు అవుతుంది
- భారీ చేరికలు తథ్యం...
- విలేకర్ల సమావేశం లో స్పష్టం చేసిన మాజీ మంత్రి ఈటేల

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పతనం ఖాయమని, బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని మాజీ మంత్రి, బీజేపీ ఎన్నికల ప్రచార కమిటీ, చేరికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటేల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు.

## మంత్రిని ఓడించే సత్తా

# కాంగ్రెస్ కే ఉంది

### ఖమ్మం నియోజకవర్గంలో అవకాశం ఇవ్వండి

### ఖమ్మం అసెంబ్లీకి మహ్మద్ జావీద్ దరఖాస్తు

### నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



4లో..

(ఖమ్మం-విజయంన్యూస్)
ఖమ్మం జిల్లాలో మంత్రిని ఓడించే సత్తా కాంగ్రెస్ పార్టీ కే ఉందని, మైనార్టీగా నాకు టిక్కెట్ ఇస్తే కచ్చితంగా ఓడించి తీరుతామని ఖమ్మంనియోజకవర్గ పీసీసీ సభ్యులు మహ్మద్ జావిద్ ధీమా వ్యక్తం చేశారు.

# బీజేపీ గెలవడం ఖాయం

(మొదటిపేజీ తరువాయి..)

శుక్రవారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన ఖమ్మం నగరంలోని శ్రీశ్రీ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పరిపాలన మీద ప్రజలు విసుగు చెందారని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కుటుంబ పాలనగా, అవినీతి పాలనగా మార్చేసి, దోచుకోవడం, దాచుకోవడం అనే పాలసీని ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చేశాడని ఆరోపించారు. ఒక్కొక్క వ్యక్తిపై లక్షల రూపాయల అప్పు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. భూముల ధరలకు రెక్కలు వస్తున్న ఈ తరుణంలో నిత్యావసర ధరలు కూడా అంతే వేగంగా ఆకాశానంటుతున్నాయని, వాటిపై ప్రభుత్వ నియంత్రణ కరువైందన్నారు. ప్రభుత్వం అవినీతి పాలనలో ప్రజలు బతకలేకపోతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో కెసిఆర్ మళ్ళీ అధికారంలోకి రాకూడదని అన్ని వర్గాల ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో గెలిచి తీరాలని ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా అమిత్ షా లను ఆదేశించారు. 2019 తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అన్ని ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని అన్నారు. బీఆర్ఎస్ అధికార దుర్వినియోగంతో అర కొర గా ఎక్కడో ఒక చోట గెలిచిందని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఏ ఒక్క ఎన్నికలోనూ విజయం సాధించలేదని అన్నారు. సీఎం కెసిఆర్ ను గద్దె దించాలి అంటే అది కేవలం బీజేపీ తోనే సాధ్యమని స్పష్టం చేశారు. బీజేపీ సారథ్యంలో దేశం సుభిక్షంగా ఉందని, ప్రధాని నరేంద్రమోడీ అద్భుతంగా, అదర్శ పరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఆయన పరిపాలనతో ఎన్నో దేశాలు దోస్త్ మేరా దోస్త్ అంటున్నాయని అన్నారు. నరేంద్రమోదీ లాంటి అద్భుతపాలనను ప్రజలు మరోసారి కోరుకుంటున్నారని దేశంలో మూడవ సారి గెలిచి హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో క్లిన్ స్వీప్ చేస్తున్నామని, అద్భుతమైన మెజారిటీ సీట్లు సాధించి తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండాను ఎగరేస్తామన్నారు. అందుకు కావాల్సిన అన్ని చర్యలు చేపట్టామన్నారు.

## వ్యవసాయానికి అండగా ఉండేది నరేంద్రమోడీ ప్రభుత్వం

భారత దేశం వ్యవసాయానికి అండగా ఉండే ప్రభుత్వం నరేంద్రమోడీ ప్రభుత్వమని ఈటేల రాజేందర్ తెలిపారు. రైతు బంధు తరహాలో కుంట భూమి ఉన్న 6 వేలు ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమేనని అన్నారు. ఎరువుల మీద సబ్సిడీ ప్రకటించింది నరేంద్ర మోడీ ప్రభుత్వమని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు వెళ్ళినప్పుడు అబ్ కీ బాత్ కిసాన్ సర్కార్ అంటూ మోసపూరిత మాటలు చెప్పున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి మాత్రం ఏమి చేయడం లేదన్నారు. ఇక్కడి సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారికి పంచి పెడుతున్నారని తెలిపారు. మేము హామీలు అంటూ ఏమి ఇవ్వం కానీ ఇవ్వని హామీలను పూర్తిగా నెరవేర్చుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పంట నష్టం పోయినప్పుడు బీజేపీ ప్రభుత్వం ఇచ్చే ఫసల్ భీమా యోజన పథకం కూడా అమలు చేయడం లేదన్నారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వ అండదండలతో కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తామని తెలిపారు. బీజేపీ కొత్తది కాదు దేశాన్ని ఉన్నతంగా పాలిస్తున్న పార్టీ అని, గుజరాత్ వంటి రాష్ట్రంలో 5 సార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు.



నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి దిక్సూచిగా రాబోయే రోజులకు నాంది పలుకుతుందని, సీఎం కెసిఆర్ కు ప్రజల మీద, ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదన్నారు. ఆయనకు కేవలం దావత్ లు లిక్కర్ మీద మాత్రమే నమ్మకం ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలు ఆకలినైన భరిస్తుంది కానీ, ప్రధాని నరేంద్ర మోడీ రెండు సార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి ఎంతో ఉందన్నారు.

## ఖమ్మంలో ప్యూడోలిస్ట్ మంత్రి పువ్వాడ

మంత్రి పువ్వాడ పుట్టింది కమ్యూనిస్ట్ పార్టీలో అని చెప్పుకుంటున్నాడు కానీ ఆయన వ్యవహార శైలి మాత్రం ప్యుడోలిస్ట్ గా ఉంటుందని ఆరోపించారు. ఆయన మా కార్యకర్తల మీద ఎన్నో కేసులు పెట్టిస్తున్నాడు దాని కారణంగా మా కార్యకర్త ఆత్మహత్య చేసుకున్నాడు. బీఆర్ఎస్ పార్టీ మొదటగా ఓడిపోయే జిల్లా ఖమ్మమేనని అన్నారు. అందుకు ప్రజలందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## ఖమ్మంలో అమిత్ షా పర్యటన

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేంద్రహోమంత్రి అమిత్ షా పర్యటన ఉంటుందని ఈటేల రాజేందర్ స్పష్టం చేశారు. ఈనెల 27న ఉదయం 11.30గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానం ద్వారా గన్నవరం విమానాశ్రయంకు చేరుకుని, అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో మధ్యాహ్నం 1గంటకు భద్రాచలం చేరుకుంటారని తెలిపారు. భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజలు చేసుకుని తిరిగి మధ్యాహ్నం2 గంటలకు హెలికాప్టర్ ద్వారా ఖమ్మం సర్దార్ వల్లాబాయ్ పటేల్ స్టేడియంకు చేరుకుంటారని అన్నారు. అనంతరం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభకు అమిత్ షా హాజరువుతారని తెలిపారు. ఈ సభకు లక్షమందికి పైగా ప్రజలను తరలించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు వర్షం వచ్చిన, ఎండ కొట్టిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాహుబలి స్టేజీలను తయారు చేస్తున్నామని తెలిపారు. ఖమ్మం లో అమిత్ షాతో బహిరంగ సభ పెట్టేందుకు రెండు సార్లు అనుకుని అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు మనం సభ ఏర్పాటు చేయకూడదని సభను రెండు సార్లు వాయిదా వేశామని తెలిపారు. 4,5 రోజులుగా అమిత్ షా సభ ఏర్పాట్లు క్షేత్ర స్థాయిలో జరుగుతున్నాయని తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రధాని నరేంద్ర మోడీకి బీజేపీ పార్టీకి అండగా ఉందని నిరూపించాలని అన్నారు. నాగార్జున సాగర్ ఉన్న జిల్లా ఎంతో సుభిక్షంగా ఉండే ప్రాంతమని అన్నారు. రైతాంగాన్ని దెబ్బలు కొట్టి బేడీలు వేసి జైల్ కి పంపింది ఈ జిల్లా లో జరిగిన ఘటనేనని అన్నారు. అత్యధికంగా గిరిజనులు ఉన్న జిల్లా ఖమ్మం జిల్లా అని, గిరిజనులు అడివిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని, గిరిజనులు ఫారెస్ట్ అధికారుల కాళ్ళు పట్టుకుని బతిమిలాడుకున్న పరిస్థితి ఖమ్మం జిల్లాలోనే జరిగిందన్నారు. మార్పుకు నాంది పలికే జిల్లా అభివృద్ధిని కోరుకునే జిల్లా కూడా ఖమ్మం జిల్లా మాత్రమేనని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు ధర్మానికి న్యాయానికి అండగా ఉంటారని తెలిపారు.

## భారీగా చేరికలుంటాయి

ఖమ్మం జిల్లాలో జరిగి అమిత్ షా బహిరంగ సభలో భారీగా చేరికలు ఉంటాయని చేరికల కమిటీ చైర్మన్ ఈటేల రాజేందర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20మందికి పైగా చేరికలు ఉంటాయని తెలిపారు. చేవేవారంత ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఉంటారని, అలాంటి వారే చేరుతున్నారని తెలిపారు.

## సభాస్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి

ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ గ్రౌండ్ ను బీజేపీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటేల రాజేందర్, బీజేపీ నాయకులు పరిశీలించారు. సభాస్థలాన్ని పరిశీలించి, అక్కడ వర్క్ చేస్తున్న వారికి సలహాలను అందించారు. అలాగే బీజేపీ జిల్లా నాయకులకు పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి విజయరామారావు, మాజీ ఎమ్మెల్యే జనార్ధనర్ రావు, కిసాన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, నున్నా రవి, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

---

**చేసిన ప్రజాసేవ చూసి టికెట్ ఇవ్వండి**

**చిత్తశుద్ధితో పార్టీ అభివృద్ధికై పనిచేసా**

**కొత్తగూడెం అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తు**

# కార్యకర్తలే నా బలం : టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కొత్తగూడెం పార్టీ అభ్యున్నతి కోసం అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గంలో తాను చేసిన కార్యక్రమాలు చూసి తనకు కొత్తగూడెం టికెట్ ఇవ్వాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతు బిఫామ్ పై కొత్తగూడెం నుండి గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో కాంగ్రెస్ ఖాళీ అయిందని ప్రచారం చేసినప్పటి నుండి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగ నిలబడి నాటి నుండి వారి కష్టసుఖాల్లో తోడుగా ఉన్నానని అన్నారు. టికెట్ రాలేదని ఎందరో నాయకులు పార్టీని వీడినప్పటికీ తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ కోసం, కాంగ్రెస్ అభిమానుల కోసం, నియోజక వర్గం ప్రజల కోసం వారికి సేవ చేస్తున్నానని అన్నారు. పార్టీని, ప్రజలను నమ్ముకుని తాను రాజకీయం చేస్తున్నానని, అధికార పార్టీ నుండి ఎన్నో కష్టనష్టాలు, సవాళ్లు ఎదురైనా వాటన్నింటిని ఎదుర్కొని ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలిచానని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా తన వంతు కృషిగా విజయవంతం చేస్తున్నానన్నారు. పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యే పార్టీ మారిన కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గ ప్రజలకు దగ్గరగా చేశానని, అధిష్టానం తన సేవలకు మెచ్చి తనకు టీపీసీసీ సభ్యుడిగా పదవి కుడా ఇచ్చిందని, ఇప్పుడు కొత్తగూడెం అసెంబ్లీ టికెట్టు ఇస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. పార్టీ కోసం తాను చేసిన కష్టానికి ఫలితంగా కచ్చితంగా టికెట్ తనకే వస్తుందని ఆశిస్తున్నానని టిపిసిసి సభ్యులు, కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగా సీతారాములు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో కొత్తగూడెం నియోజకవర్గం తరపున కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. గాంధీ భవన్ కు ఆయనతో పాటుగా కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉకంటి గోపాలరావు, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, మారెబోయిన హరిబాబు,ఆకునూరి కనకరాజు,మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, కేశబోయిన నర్సింహా రావు, చిమట.నాగేశ్వర్రావు, బొల్లం ఉదయ్ కుమార్, తదితర నాయకులు, కార్యకర్తలతో కలిసి వచ్చారు.







(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్) ప్రజల ఆశీర్వదామే నన్ను ఇంత పెద్దవాడ్ని చేసిందని, వారి ఆశయం కోసం, నా అంతిమ లక్ష్యం కోసం రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, ఎక్కడ తగ్గేదే లేదని, అందురు సిద్దంగా ఉండాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పాలేరు టిక్కెట్ ను ఆశించిన తుమ్మల నాగేశ్వరరావుకు టిక్కెట్ కేటాయించకపోవడంతో మనస్థాపానికి గురైన మాజీ మంత్రి, తన సత్తా చూపించే పనిలో పడ్డారు. అందులో భాగంగానే శుక్రవారం హైదరాబాద్ నుంచి ఖమ్మం జిల్లాకు వచ్చిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వేలాధి మంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖమ్మంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ మీతోటి రాజకీయ అనుబంధాన్ని తెంచుకుందామని అనుకున్న, రాజకీయాలకు దూరమవుదామని అనుకున్నానని, కానీ అభిమానులు, అనుచరులు చూపించే మీ అనురాగం, అపాయతే నాకు మరింత బలాన్ని అందిస్తుందన్నారు. అందుకే మరోసారి నాకోసం కాకుండా మీ కోసం, మీ అంతిమ లక్ష్యం కోసం రాజకీయం చేస్తానని అన్నారు. నా ఆలోచనలు ఎప్పుడు జిల్లా ప్రజల సంక్షేమం, అభివద్దిపైనే ఉండేదన్నారు. నాకంటే పెద్దపెద్ద వారికి జిల్లా అవకాశం ఇచ్చిందని, కానీ డెవలఫ్ చేసే అద్రుష్టం నాకు మాత్రమే వచ్చినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. గల్లిగల్లికి రోడ్లు వేశానని, కాలువల ద్వారా సాగునీటిని అందించానని, అద్భుతమైన ప్రాజెక్టులను కట్టుకున్నామని, నిత్యం ప్రజల కోసమే ఆలోచిస్తానని అన్నారు. జిల్లా జీవన స్థితిగతులు మెరుగుపడాలని, జిల్లా ప్రజలు చిరునవ్వుతో జీవించాలనే ఆలోచనతో నేను పనిచేశాని అన్నారు.

# తగ్గేదేలే.. పోటీ చేసుడే..!

## పరాభవానికి ప్రతీకారం తప్పదన్న మాజీ మంత్రి

- ప్రజల కోసం పోటీ చేస్తానని స్పష్టం చేసిన తుమ్మల
- గోదావరి నీళ్లతో ప్రజల కాళ్లు కడుగుతా
- అభిమానుల ఆశీర్వాదమే నాకు మరింత శక్తినిస్తోంది
- జిల్లా ప్రజలకు పాదాభివందనాలు
- రాజకీయ పదవి నా కోసం కాదు
- ప్రజల కోసం నా జీవితాన్ని అంకితం చేశా
- తప్పించానని శునాకానంధం పొందుతున్నారు
- విలేకర్ల సమావేశంలో భావోద్వేగాని గురైన తుమ్మల
- నాయకన్ గూడెం నుంచి భారీ ర్యాలీ
- అడుగడుగున నిరాజనాలు

ప్రజల కోసం నా జీవితాన్ని అంకితం చేశానని తెలిపారు. రాజకీయ పదవి నా కోసం కాదు.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనే ఆలోచన తో పదవులు తీసుకున్నానని, అంతకంటే ఎక్కువగా పనిచేశానని స్పష్టం చేశారు. నాగలపట్టిన నాకు ఎమ్మెల్యే గా, మంత్రిగా అవకాశం ఇచ్చే ఇంతటి వాడ్ని జిల్లా ప్రజలకు నేను చేసిన పనులు నాకు సంత్రుప్తినివ్వలేదని, క్రిష్ణమ్మ నీటిలో గోదావరిని కలిపే సంగమంను తయారు చేసి, పాలేరు, లకారం, కేతపల్లి, వైరా లాంటి జలాశయాలతో పాటు చెరువులన్నింటిని నింపి ప్రజల కాళ్లు కడగడమే నా లక్ష్యమని అన్నారు. ఆ విధంగా నేను పనిచేశా, సీతారామా ప్రాజెక్టును నిర్మాణం అయ్యే వరకు ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. సీఎం కేసీఆర్ తో కొట్లాడి మరీ ప్రాజెక్ట్ ను తెచ్చుకున్నానని అన్నారు. నేను కష్టపడ్డినప్పుడు, కింద పడినప్పుడు మీ చేతితో లేపి రాజకీయం చేసే అవకాశం కల్పించారని, అందుకే మీ కోసం మరోసారి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. గోదావరి నీళ్ళతో మీ కాళ్ళు కడిగే వరకు మీతో ఉంటానని.. ఎమ్మెల్యే గా





ఉంటానని హామీనిచ్చారు. కొందరు పరాన్న శక్తులు నాకు మోసం చేయొచ్చు అంత మాత్రానా మనమేవ్వరం భయపడోద్దన్నారు. ఇలాంటి ఓటమిలో, అవమానాలను ఎన్నో సార్లు చూశామన్నారు. రిటన్ గిఫ్ట్ తప్పదన్నారు. మీ ఆత్మ గౌరవం కోసం నేను పోటీ చేసి రిటన్ గిఫ్ట్ పంపించి తీరుతామన్నారు. మీరందరు ఎక్కడ తలవంచుకునే పరిస్థితి రానివ్వనని, అదే పరిస్థితి వస్తే నేనే తల నరుకుంటానని అన్నారు. నన్ను తప్పించానని కొన్ని తాత్కాలిక శునకానందం పొందుతున్నారని, అలాంటి వారి గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కచ్చితంగా పోటీ చేసి తీరునానని మరోసారి స్పష్టం చేశారు. కార్యకర్తలందరు ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మల తనయుడు తుమ్మల యుగేందర్, సాదుర మేష్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, మాదాసు ఉపేందర్, రమేష్, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బిక్కసాని నాగేశ్వరరావు, పత్తి శ్రీను తదితరులు హాజరైయ్యారు.

# చేవేళ్ల సభతోనే సర్కార్ తథ్యం



(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)

బిఆర్ఎస్ దశాబ్ద పాలనలో ఏమి రాకపోగా, ఉన్నవి కూడా కోల్పోతూ ఆందోళన చెందుతున్న ప్రజలకు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉండటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట బహిరంగ సభను నిర్వహిస్తున్నాం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ బహిరంగ సభ చారిత్రాత్మకం కానుంది. వెనుకబడిన చేవెళ్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి, లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 38వేల కోట్ల రూపాయలతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును డిజైన్ చేశాం. రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్, పరిగి, చేవెళ్ల తదితర నియోజకవర్గంలోని లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలన్న బృహత్తర ప్రణాళికను తయారుచేసి ప్రాణహిత ప్రాజెక్టుకు కేటాయించిన 38 వేల కోట్ల రూపాయల్లో పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పనులను ముమ్మరంగా చేశాం. ప్రత్యేక తెలంగాణ తెచ్చుకున్న తర్వాత మిగిలిన 28 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఉంటే లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి ఉండేది తక్కువ ఖర్చుతో నీళ్లు వచ్చే అవకాశం ఉన్నటువంటి ఈ ప్రాజెక్టు పూర్తి అయితే కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని, ఆ ప్రాజెక్టుకు అంబేద్కర్ పేరు ఉండొద్దన్న దురాలోచనతో ప్రాణహితను చంపేసి కాలేశ్వరం పేరు పెట్టి డిజైన్ చేసి లక్ష కోట్ల రూపాయలకు పెంచి చేవెళ్లకు నీళ్లు రాకుండా కుట్రలు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇప్పుడు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. సీఎం కేసీఆర్ ప్రాణహిత నుంచి కాకుండా రంగారెడ్డి జిల్లాకు కృష్ణా నది నుంచి నీళ్లు తీసుకు వస్తానని మాయమాటలు చెప్పి పది సంవత్సరాలు అవుతున్న చుక్కనీరు తీసుకురాలేదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో అంతర్భాగమైన లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును పూర్తి చేయకుంటే ఓట్లు అడగనని చెప్పిన కేసీఆర్ ఇప్పటికీ పూర్తి చేయలేదు. పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్ల కోసం లక్షల కోట్లు ఖర్చు పెట్టింది, బడ్జెట్ నిధులు ఖర్చు పెట్టింది, పైగా ఐదు లక్షల కోట్ల అప్పు చేసింది. కానీ కృష్ణా, గోదావరి నదుల నుంచి అదనంగా చుక్క నీరు తీసుకురాలేదని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు రాలేదు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనల్లో నిధులన్నీ అయిపోయి, ఐదు లక్షల కోట్ల రూపాయలు అప్పయ్యింది. నియామకాలు కూడా చేయలేదు. తెలంగాణ తెచ్చుకున్నది ఇక దేని కోసం? అని అన్నారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పట్ల, ఇక్కడి ప్రజల పట్ల బాధ్యత ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు బయటకు వచ్చి ఈ ప్రభుత్వాన్ని, కేసీఆర్ని నిలదీయాలని ప్రశ్నించారు. మన ప్రాంత అభివృద్ధికి నీళ్లు, నిధులు వద్దు. మా దోపిడీ, మా కాంట్రాక్టులు మాకుంటే చాలని అనుకుంటే మీ ఖర్మ. మిమ్మల్ని వచ్చే ఎన్నికల్లో ప్రజలే చూసుకుంటారని అన్నారు. ప్రజలు ఆగమాగం కావద్దని చెప్పే కెసిఆర్ ముందస్తు ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో ఆగమాగమై అభ్యర్థుల ప్రకటన చేసుకున్నాడని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడెకరాల భూమి ఇస్తానని, ఇంటికో కొలువు ఇస్తామని, దళిత బంధు పేరిట పది లక్షలు ఇస్తామని, దళిత గిరిజనులను మోసం చేయడమే కాకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంపిణీ చేసిన ఇరువై రెండున్నర లక్షల ఎకరాలు భూములను బలవంతంగా వెనక్కి లాక్కొని బహుళ జాతి కంపెనీలకు కట్టబెడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత పక్షపాతి ఎట్లా అవుతాడన్నారు. ఆత్మగౌరవంతో తలెత్తుకొని దళిత గిరిజనులు బతకాలంటే అది కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమవుతుందన్నారు. దళిత గిరిజనులు అభివృద్ధి చెందాలని ఆత్మగౌరవంతో బతకాలని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూములు పంచడమే కాకుండా వారి చదువుల కోసం ప్రత్యేకంగా హాస్టల్స్ రెసిడెన్షియల్ కళాశాలలు తీసుకువచ్చి వారి ఉద్యోగం పొందడానికి రిజర్వేషన్లు కల్పించి సమాజంలో సమానత్వం కల్పించే ప్రయత్నం కాంగ్రెస్ చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారం చేసి దళితులకు మూడు ఎకరాల భూములు ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ దళితులను నిట్ట నిలువున ముంచాడని, కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించాడని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆత్మగౌరవం లేకుండా చేయడంతో పాటు బానిసలుగా చూస్తున్నదని తెలిపారు. రాష్ట్ర సంపద పంచకపోగా ఉన్న ఇల్లు, వాకిలి కూడా గుంజుకుంటాడన్న భయంలో దళిత గిరిజనులు ఉన్నారని తెలిపారు. దళిత గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ అప్పుడు ఇప్పుడు ఎల్లప్పుడూ అండగానే ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళిత గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుప రచడానికి ఏం చేస్తుందో భవిష్యత్తు గురించి శనివారం జరిగే చేవెళ్ల సభలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ప్రకటన చేయబోతున్నామని తెలిపారు. అర్దకరాయి గ్రామపంచాయతీ పరిధిలో 900 ఎకరాలు బలవంతంగా తీసుకొని నిర్వాసితులకు 12 లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వం కోటి 25 లక్షలకు ఎకరం చొప్పున కంపెనీలకు అలాట్ చేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు. చందనవెల్లిలో 18 వందల ఎకరాలు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 8 వేల ఎకరాలు ప్రభుత్వం పేదల నుంచి బలవంతంగా గుంజుకున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక్క ఊరిలోనే లక్ష కోట్ల రూపాయల విలువైన భూములను దళిత గిరిజనులకు పంచితే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని గుంజుకొని ప్రపంచంలోనే అత్యంత సంపన్నులైన అమెజాన్ లాంటి సంస్థలకు ఇవ్వడం దుర్మార్గమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఇందుకోసం కాదు. సంపద అందరికీ పంచబడాలని, ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలని ఇచ్చిన తెలంగాణను బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ లూటీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఏం ఆశించి తెలంగాణ ఇచ్చింది? బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర సంపద ఎటు ఎలా అవుతుంది? తెలంగాణ సంపద ఎటు పోతుంది? అన్న విషయాలు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వివరించబోతున్నదని అన్నారు. రాష్ట్ర సంపద, వనరులు ప్రజలకే చెందాలని విశ్వసించే ప్రజలు చేవెళ్లలో శనివారం జరిగే ఎస్సి, ఎస్టీ డిక్లరేషన్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని, చేవెళ్లలో జరిగే ఈ బహిరంగ సభ చారిత్రాత్మకం కానున్న నేపథ్యంలో ఆ చరిత్ర పుటల్లో మనందరం పాలు పంచుకుందామని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్, రాష్ట్ర నాయకులు భీమ్ భారత్ తదితరులు ఉన్నారు.

# మంత్రిని ఓడించే సత్తా కాంగ్రెస్ కే ఉంది

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం హైదరాబాద్ లో దరఖాస్తు చేసుకునేందుకు భారీ కార్ల ర్యాలీ తో టిపిసిసి సభ్యులు జావిద్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎస్ఆర్ కాలనీ నుంచి ఖమ్మం వైరా రోడ్డు మీదగా కాల్వొడ్డు వరకు భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక కార్లలో హైదరాబాద్ లోని గాంధీ భవన్ కు చేరుకుని ఖమ్మం నియోజకవర్గానికి దరఖాస్తు చేశారు. అంతకంటే ముందుగా జావిద్ నివాసంలో ఏర్పాటు చేసిన జావిద్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను జావిద్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా జావిద్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కేసీఆర్ చెప్పే మోసపు మాటలు ప్రజలు నమ్మడం లేదని ఆయన తెలిపారు.ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఆయన అన్నారు.కచ్చితంగా కాంగ్రెస్ టిక్కెట్ తనకే వస్తుందని. ఆయన చెప్పారు.ఖమ్మంలో మట్టి



సాక్షిగా చెపుతున్న ఈ ప్రాంత ప్రజల నమ్మకం నిలబెడతానని ప్రతిజ్ఞ చేస్తున్ననన్నారు. ప్రజలు నమ్మి ఎమ్మెల్యే గా పువ్వాడ అజయ్ ని గెలిపిస్తే కాంట్రాక్టుల కోసం అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజల తో నిత్యం మమేకవుతున్ననని తనను ప్రజలు ఆదరిస్తున్నారని జావిద్ చెప్పారు. బీఆర్ఎస్ పై ప్రజలు విసుగు చెందారని తెలంగాణ ప్రజానీకం రాష్ట్రంలో మార్పు కోరుకుంటుందని స్పష్టం చేశారు. యువనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో మల్లికార్జున్ కార్గే సారథ్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని టిఆర్ఎస్ నేతలు ఇండ్లకే పరిమితమయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని జ్యోష్యం చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 30% పథకాలు కమిషన్ దార్లకే అని విమర్శించారు. ఏ ఒక్క వర్గాన్ని కూడా కేసీఆర్ బాగు చేయలేదని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అదోగతి పట్టించాడని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని కచ్చితంగా తెలంగాణలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సైదులు, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ముస్తాఫా, రవి, జిల్లా అనుబంద సంఘాల అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, హుస్సేన్ తదితరులు హాజరైయ్యారు.



# అమిత్ షా బహిరంగ సభను జయప్రదం చేయండి

## బిజెపి జాతీయ నాయకులు పొంగిలేటి సుధాకర్ రెడ్డి



**తల్లాడ ఆగస్టు 25 (విజయం న్యూస్)**

ఈ నెల 27న నాడు కేంద్ర హోం శాఖ మాత్యులు అమిత్ షా ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఆ కార్యక్రమంలో భాగంగా తల్లాడలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు తమిళనాడు సహించార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పాల్గొని మార్గదర్శం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పరిపాలన అవినీతి లేకుండా కుటుంబ పాలన లేకుండా అందిస్తున్న ఏకైక భారత ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు దేశ దేశాలలో ఆర్థిక సంక్షోభం దిశగా క్లిష్ట పరిస్థితుల్లో ఒక ప్రక్క చైనా పాకిస్తాన్ శ్రీలంక చివరకు అమెరికా లాంటి దేశాలలో కూడా బ్యాంకులు దివాలా తీసి ఆర్థికపరమైనటువంటి సంక్లిష్టతను ఏర్పడినటువంటి సంగతి విధితమే అని అన్నారు కానీ భారతదేశంలో ఎలాంటి ఆర్థిక సంక్షోభం లేకుండా సజావుగా నడిపిస్తున్నటువంటి ఘనత ప్రధాని మోడీదే అని కొనియాడారు కాంగ్రెస్ హయాంలో లేని అభివృద్ధి ఈశాన్య రాష్ట్రాల్లో చైనా పాకిస్తాన్ తీర ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి ఎంతో ఘనసీయంగా జరిగిందని కొనియాడారు ఇండియా పేరుతో అవినీతిపరులంతా ఏకమయ్యారని అన్నారు వారు నరేంద్ర మోడీని బిజెపిని కనీసం తాకను కూడా తాకలేరని తెలిపారు తెలంగాణలో కూడా కేంద్రం ఇస్తున్నటువంటి నిధులను పక్కదారి మళ్లిస్తున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇక్కడ ప్రజలకు తన సొంత పథ కాలుగా వాడుకుంటున్నారని తెలి పారు. రాబోయే కాలంలో తెలంగాణ గడ్డపై కూడా కాషాయపు జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తపరిచారు అదే ఉద్దేశంతో ఖమ్మంలో ఎల్లుండి ఆదివారం అమిత్ షా భారీ బహిరంగ సభను లక్ష మందితో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ అత్యధిక సంఖ్యలో అమిత్ షా సభకు రావాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, జిల్లా కోపరేటివ్ సెల్ కన్వీనర్ తేజావత్ బాలాజీ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గాద కృష్ణారావు, మండల కార్యదర్శి రాయల రమేష్, నాగేశ్వరరావు నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# వివక్ష చూపిస్తే ఉద్యమిస్తాం..

**నూగురు వెంకటాపురం/ఆగస్టు 25(విజయం న్యూస్):**

అగ్రవర్ణ రాజకీయ పార్టీలు మాదిగల సాధికారతను విస్మరిస్తున్నాయని మాదిగ జేఏసి జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి అన్నారు. రహదారులు భవనాల అతిథి గృహ ఆవరణలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మురళి పాల్గొని మాట్లాడారు. 12% రిజర్వేషన్ కై ముప్పై ఏండ్ల పోరాట చరిత్ర కలిగిన మాదిగలను తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ పావులుగా వాడుకున్నారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే మాట మార్చి వెన్ను చూపేడని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్ మేనిఫెస్టోకే మద్దతు ఇస్తామని ప్రకటించారు. వివక్షత కనపరిస్తే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ములుగు అసెంబ్లీ ఇన్చార్జ్ యాసం రమేష్, జిల్లా యువజన అధ్యక్షులు ఈరెల్లి ప్రదీప్, మండల నాయకులు అంజి, నరేష్, శివ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా మాకు అవకాశం ఇవ్వండి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్‌కు వినతి



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్‌కు వినతి

(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

ఎస్టీ రిజర్వడ్ అయిన వైరా నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎరుకుల అభ్యర్థి పాలకుర్తి నాగేశ్వరరావుకు సీటు కేటయించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్‌ను ఆ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రెండు సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని ఒక్కసారి కూడా ఎరుకల కులం వారికి అవకాశం ఇవ్వలేదని ఈసారైనా ఎరుకల కుల అభ్యర్థికి అవకాశం ఇచ్చి పార్టీకి ప్రజలకు సేవ చేస్తున్న పాలకుర్తి నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి నాగేశ్వరరావు 1994 నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో ఎన్నో రకాల బాధ్యతలను తన భుజాలపై వేసుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో అంకిత భావంతో పనిచేస్తూ నిబద్ధత కలిగిన నాయకుడిగా కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సోనియాగాంధీ, యువనేత రాహుల్ గాంధీ ఆలోచనలను అమలు పరుస్తూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశం, రేణుక చౌదరి, మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డిల బలమైన సారథ్యంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి విజయ తీరాలకు చేర్చే బాధ్యతలను భుజాలపై ఎత్తుకుని వర్గ రహిత రాజకీయాలను ప్రోత్సహిస్తూ నిరంతరం కృషి చేస్తానని తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షులు శ్రీరామ్ ప్రసాద్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మూకర ప్రసాద్, తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టబాతి వెంకటరమణ, దుగ్గిరాల సామెలు, దుగ్గిరాల వెలియేసు, మొగల రమణ, అంగిడి ప్రకాశ్, దుగ్గిరాల జాకోబు, దుగ్గిరాల మహేష్, వసంత పుల్లయ్య తదితరులు పాల్గన్నారు.

# చేవెళ్ల సభను విజయవంతం చేయండి

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



నేడు చేవెళ్ల లో నిర్వహించ నున్న ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కోరారు. ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లి ఖార్జున ఖర్గే పాల్గొనున్నారని తెలియజేశారు. ఈ డిక్లరేషన్ తో ఎస్సీ ఎస్టీ లకు రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించనున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# సీఎం కేసీఆర్‌ను కలిసిన మంత్రి పువ్వాడ..

## టిక్కెట్ ఇచ్చినందుకు అభినందనలు తెలిపిన సీఎం

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

సీఎం కేసీఆర్‌ను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా తనకు పోటీ చేసే అవకాశం కల్పించినందుకు గాను ప్రగతి భవన్ లో ఉంటున్న సీఎంను ఆయన కలిసి ధన్యవాదాలు తెలిపారు. బుకే ఇచ్చి,చాలువతో ఘనంగా సన్మానం చేశారు. కచ్చితంగా గెలిచి వస్తానని, పదికి పది సీట్లు గెలుస్తామని, మీకు గిఫ్ట్ గా ఇస్తామని సీఎంకు హామినిచ్చినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ జాగ్రత్తగా చేసుకోవాలని, ఏదైనా ఇబ్బంది అయితే తనతో మాట్లాడాలని సూచించినట్లు తెలిపారు.



## మంత్రి పువ్వాడను కలిసిన మదన్ లాల్

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మదన్ లాల్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రకటించడం పట్ల కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని శుక్రవారం హైద్రాబాద్ లోని వారి అధికారిక నివాసంలో పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైరా అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజారిటీ తో గెలిచి కేసీఆర్ కి కనుకగా ఇవ్వాలని మంత్రి పువ్వాడ మదన్ లాల్ ను శాలువాతో సత్కరించారు.